సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
ఖమ్మం రూరల్, ఏన్కూర్, వేంసూర్, సత్తుపల్లి రూరల్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 27, ఫిబ్రవరి 2025 8 పేజీలు



# శివనామస్మరణతో.. మారు మ్రోగిన శైవక్షేత్రం

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- :** శైవక్షేత్రంలో హరహర మహదేవ.. శంభో శంకర.. ఓం నమః శివాయ అనే నామస్మరణం మారుమోగింది. ఓం నమ: శివాయ అంటూ అఖిలాండ బ్రహ్మాండనాయకుడు శంకరుడిని భక్తిప్రపత్తులతో పూజించారు. ఓం నమో శివ రుద్రాయ.. ఓం నమో స్థితి కంఠయ.. ఓం నమో హరరాగభరణాయ.. ప్రణవాయా.. డమడమ ఢమరుక నందాయా.. అనే పిలుపుతో భక్తకోటి పులకించింది. శివనామ స్మరణం సకాల పాపాలకు హరణం అని భక్తులు నమ్మకం ఉండడంతో ఎటు చూసిన శివనామ స్మరణమే వినిపించింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శివరాత్రి వేడుకలు కన్నుల పండువగా, వైభవంగా భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. అర్ధరాత్రి నుంచే శివాలయానికి భక్తులు చేరుకోవడంతో తెల్లవారు జాము నుండే శివలింగాలను దర్శించుకొనిభక్తులు అభిషేకాలు చేస్తూ మహా శివరాత్రి సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని శైవ పుణ్యక్షేత్రాలన్ని కిటకిటలాడాయి. లోపలపేజీలో...



# ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

### ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం , ఫిబ్రవరి -26 :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ, ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 2వ పేజీలో...



# పెట్రోల్ బంకుల్లో అవకతవకలు..?

### అలెర్ట్‌గా లేకుంటే అంతే సంగతులు..?

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** పెట్రోల్ బంకులు నిత్యం వాహనదారులతో బిజీగా ఉంటాయి. పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు క్యూలు కడుతున్నారు. ఎన్నో బంకులు ఉన్నా అన్ని బంకుల్లోనూ వాహనదారులతో కిటకిటలాడుతుంటాయి. రద్దీ ఎక్కువగా ఉండటంతో బంకుల్లో చాలా రకాల మోసాలు, అవకతవకలు జరుగుతుంటాయి. కొన్నిచోట్ల పెట్రోల్ తక్కువగా రావడం, రీడింగ్‌లో మోసం చేయడం, కొలతలో మోసం, నాణ్యత లేని ఇంధనాన్ని నింపడం, ఎక్కువ డబ్బు తీసుకోవడం వంటి వివిధ మార్గాల్లో పెట్రోల్ బంకు యజమానులు వాహనదారులను దోపిడీ చేస్తున్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్)-** నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్‌లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.



2లో

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి














మొదటి పేజీ తరువాయి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పోలింగ్ సామాగ్రితో ఎన్నికల విధుల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లి, పోలింగ్ కేంద్రంలో గురువారం నాటి పోలింగ్ కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




మొదటి పేజీ తరువాయి

బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి, ఒక రూట్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందని తెలిపా రు. పిఓలు, ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఓటర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది.బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి.ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో 1 నెంబరు వేయాలి. ఎన్నికల అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపర్డెంట్ దారా ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాచిన పేట బానోత్ బాలు ఇంట్లో చోరీ

## 2తులాల బంగారం,50వేల దోచుకెళ్లిన దొంగలు

**జూలూరుపాడు,ఏసూర్య(మేజర్ న్యూస్) :** మండలంలోని మాచినపేట గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి బానోత్ బాలు అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది.ఎస్సై బాదావత్ రవి కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాచిన్నపేట గ్రామానికి చెందిన బానోత్ బాలు కుటుంబ సభ్యులతో మంగళవారం సాయంత్రం శివరాత్రి మొక్కులు తీర్చుకునేందుకు స్నానాల లక్ష్మిపురం శివాలయానికి వెళ్లారని,మొక్కులు తీర్చుకుని తిరిగి మాచినిపేట ఇంటికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండడం గమనించారని పేర్కొన్నారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు బీరువాలోని రెండు తులాల బంగారం,50వేల రూపాయల నగదును అపహరించుకుపోయారని బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై బాధావతి రవి తెలిపారు.

# పెట్రోల్ బంకుల్లో అవకతవకలు..?

మొదటి పేజీ తరువాయి




ఇదే కాకుండా మరికొన్నిచోట్ల పెట్రోల్ తోపాటు నీళ్లు వస్తున్నాయి. దీనితో వాహనం బండి సీజ్ అయిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పినపాక మండల పరిధిలోని మూడు పెట్రోల్ బంకుల్లో వివిధ మార్గాల్లో వాహన దారులను దోచుకుంటున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఇలాంటి సంఘటనే ఒకటి వెలుగు చూసింది. పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల హెచ్ పి పెట్రోల్ బంక్ లో వాహనదారులు పెట్రోలు పోసుకొని ఒక కిలోమీటర్ దూరం వెళ్లగానే వాహనాలు ఆగిపోతున్నాయి. ఎందుకు ఇలా జరిగిందో అని వాహనదారులు మెకానిక్ దగ్గరకు తీసుకెళ్లగా. పెట్రోల్ లో నీరు కలిసిందని వారు చెప్పడంతో అంతా షాక్ అయ్యారు. పెట్రోల్ బంకు వద్దకు వచ్చి లీటర్ బాటిల్ లో పెట్రోల్ కొట్టించగా పెట్రోల్ కు బదులుగా నీరు రావడంతో వాహనదారులు ఆందోళనకు దిగారు. దాదాపు 20 బైకుల్లో పెట్రోల్ పోసుకొని కొంత దూరం వెళ్లగానే అవి ఆగిపోయాయి. 20 పైగా వాహనదారులు పెట్రోల్ బంక్ ముందు ఆందోళన చేపట్టారు. అయితే ఈ విషయం ఇలా ఉండగా కొంతమంది వాహనదారులు పెట్రోల్ బంక్ దగ్గరికి వాహనాలను తీసుకువచ్చి వారి వాహనాలలో నుండి పెట్రోల్ తీయించి మరి యాజమాన్యానికి చూపించారు. వాహన దారులు పెట్రోల్ బంకుముందే వారి వాహనాలను నిలిపి వాహనాల నుండి వచ్చిన పెట్రోల్ ని యాజమాన్యానికి చూపిస్తూ దీనిలో పెట్రోల్ కంటే కూడా నీళ్ళే ఎక్కువగా ఉన్నాయని ఆందోళన చేశారు. దీనిపై వెంటనే జిల్లా విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇల్లందులో ఘనంగా కాళీ విశ్వేశ్వరుని ఊరేగింపు

## శివలింగాన్ని దర్శించుకుంటున్న అశేష భక్తులు

## అంగరంగ వైభవంగా కోటి దీపాలతో వెలుగుతున్న శివాలయం





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) :** కోటి దీపాలతో అలంకరించిన ఇల్లందు మెయిన్ రోడ్డు శివాలయం దేదీప్యమానంగా వెలుగొందుతుంది. గురువారం రాత్రి శివాలయంలో తమ మొక్కులు తీసుకొని జాగాహారాలు చేయడానికి అశేష మంది భక్తులు దేవాలయానికి వచ్చారు. తొలుత దేవాలయంలో నిక్షిప్తమై ఉన్న కాళీ విశ్వేశ్వరున్ని ఇల్లందు పట్టణంలో ఘనంగా మేల తాళాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు జరిపారు. అనంతరం శివాలయం చేరుకున్న అనేకమంది భక్తులు దర్శించుకున్నారు. ఈ ఊరేగింపులో క్రీ.శే లు ఆలయ ధర్మకర్త అయిన దమ్మిలాల్ కుటుంబ సభ్యులు శంకర్ లాల్ చౌరసియా,రాజేందర్ సింగ్ లు తమ కుటుంబంతో ఊరేగింపులో పాల్గొన్నారు. పట్టణంలోని జగదంబ సెంటర్, ఆమ్ బజార్ ల మీదుగా తిరిగి ఈ ఊరేగింపు శివాలయాన్ని చేరుకుంది. అనంతరం కాళీ విశ్వేశ్వరుడు భక్తుల పూజలను అందుకున్నారు.

## మిర్చికి కనీస మద్దతు ధర రూ 25వేలు ఇవ్వాలి- సిపిఎం



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)** మిర్చికి కనీసం మద్దతు ధర ను రూ 25 వేలు గా నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించి రైతులకు యుద్ధ ప్రాతిపదికన ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లందు మండలం లోని కొమరారం, మాణిక్యారం,గ్రామాల్లో మిర్చి కల్లాలను ఆయన సందర్శించి రైతులను ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.మిర్చి రేటు దారుణంగా పడిపోవడం తో పెట్టిన పెట్టు బడి కూడా రాకపోవడం చాలా భాదగా ఉందని రైతులు వాపోయినట్లు తెలిపారు.మద్దతు ధర లేకపోవడం వలన రైతులు ఆత్మహత్య లకు పాల్పడే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే స్పందించి మిర్చి ధరను పెంచాలని అన్నారు. ఎకరానికి లక్ష రూపాయలు పై గానే పురుగు మందులు, కూలీలు ఇతరాత్ర ఖర్చులు కలిపి పెట్టు బడి పెట్టారని కనీసం కూలీల ఖర్చులు కూడా వచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. మిర్చి రైతులను ఆదుకునే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు వజ్జా సురేష్, రైతులు ధరవత్ పాపా, భూక్యా వీరు, బుజ్జి, సరోజ, నాగమణి, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## పరమ శివుని కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య(మేజర్ న్యూస్)-** పరమ శివుని కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని 35 వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి అన్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ పాండురంగ భజన మందిరంలో శ్రీ రామలింగేశ్వర ఆలయంలో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకంలో రుక్మాంగదర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక ప్రియుడైన శివుడు ఆదిదేవుడని కోరిన వరాలు ఇచ్చే బోలా శంకరుడీ ఆనుగ్రహంతో ప్రజల జీవితాలు ఆనందమయం కావాలని బండారి ఆకాంక్షించారు. ప్రాతకాలంలో జరిగిన మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఐఎన్ టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలోని రామవరం సిఆర్‌పి క్యాంప్ నివాసి, సింగరేణి జికె,ఒసి, ఈపి ఆపరేటర్ ఉద్యోగి అయిన అజీమ్, అలాగే గౌతమ్ నగర్‌లో నివాసం ఉంటున్న జెవిఆర్ ఓసీ పి బ్లాస్టింగ్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న మెస్సీ లక్ష్మి నారాయణ తల్లి మెస్సీ బుచ్చమ్మ బుధవారం మృతి చెందారు. ఈ క్రమంలో ఐఎన్ టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మృతుల వారి పార్థివ దేహాలకు నివాళులు అర్పించి, కుటుంబాలను పరామర్శించారు. వారు మృతి చెందడం భాదకరమని, వారి పవిత్ర మైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు ప్రార్థిస్తూనన్నారు. నివాళు లర్పించిన వారిలో ఐఎన్ టియుసి నాయకులు, తదితరులు ఉన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన శైవాక్షేత్రం..

### స్వామివారిని దర్శించుకున్న జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్









**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** శివ శివ శంకర- భక్తవ శంకరా.. బ్రహ్మ మురారి సురార్చిత లింగం.. హర హర మహాదేవ శంభో శంకర అంటూ సాగిన శివనామ స్మరణతో శైవ క్షేత్రాలు మారుమోగాయి. బుధవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు కనుల పండువగా సాగాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో శైవ క్షేత్రం కిక్కిరిశాయి. వేకువ జాము నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు కొంతమంది ఉపవాస దీక్ష చేపట్టి రాత్రంతా జాగారం చేసేందుకు సన్నద్ధం చేస్తున్నారు. స్వామివారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ (ఐపీఎస్) దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు వారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఎస్పీ దంపతులకు స్వామివారి పట్టు వస్త్రాలను అందజేశారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం హెూమగుండంలో సమిధులను సమర్పించి పూజలు చేశారు. అనంతరం ఎస్పీ జాతర బందోబస్తు గురించి కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ తో చర్చించి ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా పకడ్బందీగా బందోబస్తు చేయాలన్నారు. స్వామివారిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## టేకులపల్లిలో వైభవంగా శివరాత్రి వేడుకలు

### బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు, కళ్యాణ మహెూత్సవం

### శివలింగానికి ప్రత్యేక రుద్రాభిషేకాలు





**టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)-** టేకులపల్లిలో వైభవంగా శివరాత్రి వేడుకలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా మండలపరిధిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం,కోయగూడెం పంచాయతీ ఇప్పల తండాలో ని లింగ బసవేశ్వర స్వామి, కొండంగుల బోడు గుట్టపై వెలసిన వీరభద్ర స్వామి భద్రకాళి ఆలయం, సిద్ధారం అడవిలోని సోమలింగేశ్వర స్వామి, సంపత్‌నగర్‌లోని వెంకటేశ్వర స్వామి, కొప్పురాయిలో, గ్రామాలలో శివరాత్రి పర్వదినాన మండలంలోని ప్రజలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున 4:30 గంటల నుంచి మంగళ తోరణం కట్టుట, ఐదు గంటల నుండి రుద్రాభిషేకములు ప్రారంభమై ఉదయం 10 గంటల నుండి టేకులపల్లిలో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహెూత్సవం,సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి అర్చన కార్యక్రమాలు, రాత్రి 9:30 గంటల నుండి శివపార్వతుల కల్యాణ మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో పరమేశ్వరుడికి ప్రీతిగా మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో అనేక మంగళ ద్రవ్యములతో చేశారు. పెద్ద ఎత్తున భక్తులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదలు స్వీకరించారని ఆలయకమిటీ వారు తెలిపారు.

## ఘనంగా మోడ్రన్ ఇక్రా స్కూల్ వార్షికోత్సవం










### చదువు మన తొలి రాతలను మార్చుతుంది

### చదువుతో పాటు సంస్కారం నేర్పుతుంది

### మండల విద్యాశాఖాధికారి డా: యం. ప్రభు దాయాల్

**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపాలిటీపరిధిలోని 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్‌ఇక్రా స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.కొత్త గూడెం మండల విద్యాశాఖాధికారి డా:యం. ప్రభు దయాల్, సింగరేణి కాలరీస్ కొత్త గూడెం ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ ఉపేందర్ బాబు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం,నైతిక విలువలు నేర్పించాలన్నారు.చదువును వ్యాపార దృష్టితో చూడకూడదని, సత్ సమాజం నిర్మాణం కోసం భావి భారత పౌరులను తీర్చిదిద్దే సేవ దృక్పథం తో పని చేయాలని కోరారు. ప్రకృతి సహజమైన వాతావరణంలో, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజవాన్యాన్ని అభినందించారు. అమ్మ ఔన్నత్యాన్ని, నాన త్యాగాన్ని చాటుతూ చిన్నారులు ప్రదర్శన, "వైద్యం నారాయణో హరి " అంటూ డాక్టర్ల సేవ, సెల్ ఫోన్ ల వల్ల కుటుంబ సభ్యుల మధ్య దూరాలు ఎలా పెరుగుతున్నాయెూ తెలుపుతూ చేసి దృశ్య రూపం, రంజాన్ మాసం విశిష్టత తెలుపుతూ చిన్నారులు చేసిన ప్రదర్శన 'దేశం కోసం జీవిద్దాం' అంటే చిన్నారులు ప్రదర్శించిన దేశ భక్తి గీతం. తల్లి తండ్రులను అలరించాయి.ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య,12 వార్డు మాజీ కౌన్సిలర్ కే. విజయలక్ష్మి. కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ సమద్ ప్రధాన ఉపాధ్యాయులురాలు పర్వీన్ సుల్తానా, టిచర్లు, లక్ష్మీ ప్రసన్న, శీరీషా, నీలా, సల్మా, సరస్వతీ, లతీఫా, ఖాజా నుసరత్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 27, ఫిబ్రవరి 2025

# విద్యుత్ ప్రమాదం సంభవించడంతో పూరిల్లు దగ్ధం









**6 తులాల బంగారం,90వేలు,విలువైన పత్రాలు అగ్నికి ఆహుతి**

**మంటలను అర్పిన కొత్తగూడెం ఫైర్ సిబ్బంది**

**అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన గుగులోత్ ఈరు కుటుంబం**

**ప్రభుత్వం ఆదుకుంటుంది ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భరోసా**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని సాయిరాం తండా గ్రామంలో గుగులోతు ఈరు అనే వ్యక్తి పూరి గుడిసె(తాటి ఆకుల ఇల్లు)విద్యుత్తు ప్రమాదం సంభవించి పూర్తిగా దగ్ధమైంది. బుధవారం ఉదయం సుమారు 10గంటల సమయంలో ఇంట్లో కరెంటు షార్ట్ సర్క్యూట్ తొ విద్యుత్ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంట్లోని వ్యక్తులు పొలం పనులకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం సంభవించినట్లు గ్రామస్తులు తెలిపారు. కొత్తగూడెం ఫైర్ స్టేషన్,జూలూరుపాడు పోలీస్ స్టేషన్కు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. తమ ఇల్లు కాలిపోతుందని గ్రామస్తుల సమాచారంతో పొలం వద్ద నుండి గుగులోత్ ఈరు అతని భార్య సాల్కి తెలిపారు.అగ్ని ప్రమాదం సంభవించిన ప్రాంతానికి ఫైర్ సిబ్బంది చేరుకుని ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను అదుపు చేసారు.ఈ అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది.ప్రమాద సమయంలో ఇంట్లో సుమారు 6 తులాల బంగారం, 90 వేల నగదు పూర్తిగా కాలిపోయాయి. ఈరు కొడుకు శ్రీను,కూతురు పార్వతి చదువులకు సంబంధించిన సర్టిఫికెట్లు,భూమి కాగితాలు కాలి బూడిదయ్యాయి. ఇంట్లోని ఒక క్వింటా బియ్యం, 70 కేజీల కందులు, ఇంటి సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రమాదం సంభవించడంతో తొలుత గ్రామస్తులు ఇంట్లోని సామాగ్రిని బయటపడే వేశారు. తరువాత మంటలు ఎగసి పడడంతో లోనికి వెళ్లేందుకు భయపడ్డామని పేర్కొన్నారు. తాము నివాసం ఉండే ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, మంచి సంబంధం కుదిరితే కూతురి పెండ్లి కొరకు చేయించిన బంగారు నగలు, రూ 90వేలు నగదు పూర్తిగా కాలిపోయాయని బాధితుడు వీరు వాపోతున్నాడు. పిల్లల చదువులకు సంబంధించిన సర్టిఫికెట్లు, విలువైన భూమి కాగితాలు ఈ అగ్ని ప్రమాదంలో ధ్వంసం అయ్యాయని, బియ్యం, కందులు అగ్ని పాలయ్యాయని రోధిస్తున్నాడు. వ్యవసాయం చేసుకుని జీవనం సాగించే తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. అగ్ని ప్రమాద ఘటన సంఘటనపై వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బాధితుడు వీరుతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అగ్ని ప్రమాద ఘటన బాధాకరమని, ప్రభుత్వం వీరు కుటుంబాన్ని ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అగ్ని ప్రమాద ఘటనపై స్థానిక మండల అధికారులతో నష్టపరిహార అంచనాపై మాట్లాడతానన్నారు. ఫైర్ సిబ్బంది కె రఘురాం, సురేష్, హజార్, హరీష్ పాల్గొన్నారు.

# ఓం నమశ్శివాయ నామస్మరణంతో మారుమోగుతున్న ఇల్లందు శివాలయాలు









**పరమశివుని దర్శించుకున్న దిండిగల రాజేందర్**

**ఇల్లందు టౌన్ సూర్య (మేజర్‌న్యూస్)–** పుష్పాల తోరణాలు దండలతొ విద్యుత్ దీపాల మిరమిట్లు గొలుపే అలంకరణలతో ధూప దీప నైవేద్యంతో అల రారుతున్నాయి. ఇల్లందు పట్టణంలోని పలు శివాలయాలలో ఓం నమశ్శివాయ నామస్మరణంతో భక్తులు తమ భక్తి ప్రవృత్తులను చాటుతున్నారు.పురాతన మార్వాడి బాలాజీ శివమందిర్, పరస అనంతరామయ్య అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ట్రస్ట్ వారిదేవస్థానం ఉమా గణపతి శివాలయం, హరిహర క్షేత్రంలోని శివాలయం, జగదాంబ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయం, హరిహర క్షేత్రంలోని శివాలయంలోనూ భక్తులు పోటెత్తుతున్నారు. మండలానికి ఆనికొని ఉన్న కోటిలింగాల పుణ్యక్షేత్రంలో భక్తులు కిటకిటలాడుతున్నాయి. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం రోజున పార్వతీ పరమేశ్వరుల శివ కళ్యాణం రాత్రి 12 గంటలకు ఘనంగా జరుపుకున్నారు జరుపుకున్నారు. శ్రీ సీతారామ వర్తక గ్రంథాలయం వెనకాల ఉన్న ఉమా గణపతి శివాలయంలో రేపటి రోజు గురువారం సత్యనారాయణ వ్రతంతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థపాక సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం తెల్లవారు జామున 3.30 గంటలకు కుటుంబ సభ్యులతో కలిసి ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్‌లో గల శివాలయంలో ఆ పరమ శివుడిని దర్శనం చేసుకొని ప్రధమ అభిషేకంలోను ఇతర పూజాధి కార్యక్రమంలో పాల్గొని లయకారుని ఆశీస్సులు పొందారు. పట్టణంలోని జెకె బ్లాక్ డైమండ్ స్టేడియంలో బుధవారం సాయంత్రం ఏడు గంటలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో నభూతో నభవిష్యత్తు అన్న రీతిలో ఎక్కడ రాజీ పడకుండా పగటిపూటను తలదన్నే రీతిలో విద్యుత్ కాంతుల దగ దగలతో మహాశివరాత్రి పండగ జాగరణను నిర్వహించారు.ఈసందర్భంగా ఆ పరమశివుని ముందర శివ భక్తులు కుటుంబ సభ్యులతో వచ్చి జాగరణ చేసేందుకు నిద్ర రాకుండా మ్యూజికల్ నైట్, జబర్దస్త్ ఫేమ్ హాస్య భరిత సన్నివేశాలను, టీవీ నటుల, బిగ్ బాస్ ఫ్రేమ్ మానస్, మహా గాయకుడు నల్గొండ గద్దర్ భక్తి పాటలతో ను కళాకారులు పలు సాంస్కృతిక స్కిట్ లను ప్రదర్శించి భక్తులను అలరించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వారితోపాటు వారి సతీమణి లక్ష్మి, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదల పల్లి అనసూయ, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఎంపీపీ మాజీ వైస్ చైర్మన్ మండల రాము, సీనియర్ పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, బోళ్ళ సూర్యం, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, జిల్లా నాయకురాలు వరలక్ష్మి ఖమ్మం జిల్లా మహిళా కార్యదర్శి కమలమ్మ, చిల్లా విజయభారతి, సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, బాలాజీనగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, ఐఎన్టీసీ నాయకులు షేక్ ఇమామ్ ఐఎన్ టిసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జేవిఆర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి పాంచాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం





**కొత్తగూడెంటౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణపరిధిలోని -శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈనెల 24 నుండి 28 వరకు 5 రోజులు జరుగుచున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి పాంచాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి యన్. రజనీ కుమారి పేర్కొన్నారు.దీనిలో భాగంగా బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం తెల్లవారుజామున 3.00 గంటలకి మంగళ వాద్యముల తీర్థపు బిందె, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఉ. 08.00 గం.ల నుండి ఏకవార రుద్రాభిషేకములు, ప్రాతః కాల హోమములు, అర్చనలు, తదుపరి తీర్థ ప్రసాద వితరణ చేసారు.అదేవిధంగా రాత్రి 08.00 గం.ల శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారికి, శ్రీ గంగా స్వర్ణదుర్గ అమ్మవార్లను యిచ్చి కళ్యాణ వేదికలో స్మార్తాగమ సంప్రదాయ ప్రకారంగా అత్యంత వైభవముగా కళ్యాణ మహోత్సవము జరిపామన్నారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కళ్యాణమును తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అగ్ని ప్రమాద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని సాయిరాం తండాలో అగ్నిప్రమాదం సంభవించిన బాధిత కుటుంబాన్ని బుధవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు యల్లంకి సత్యనారాయణ, భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు పరామర్శించారు. అగ్ని ప్రమాద సంఘటనపై వివరాలను తెలుసుకున్నారు.అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన వీరు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం మాచినపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతొ చికిత్స పొంది నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సొసైటీ డైరెక్టర్ హేమ్లు ను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేసి..త్వరగా కోలుకొవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి, రెడ్డిబోయిన రాము, మద్దిబోయిన రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# సాయి తేజ మృతి బాధాకరం




**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** సిపిఐ జిల్లా సమితి సభ్యులు గూగులోత్ .రాంచందర్ కుమారుడు సాయితేజ మృతి భాదాకరమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య అన్నారు. బుధవారం రాంచందర్ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. కుటుంబ వ్యవహారాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ సాయితేజ మరణించారన్న విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, జిల్లా సమితి సభ్యులు ఉడుత ఐలయ్య, మైనారిటీ జిల్లానాయకులు షెక్‌వలి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు 19 మంది అభ్యర్థులు బరిలో ఉండగా ఎన్నికలను మండలంలో పకడ్బందీగా నిర్వహించనున్నారు. జిల్లాలోనే అత్యల్పంగా ఈ మండలంలో 13 మంది ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.దీంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తదనుగుణంగా మండల స్థాయి అధికారులు ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇమ్మానుయేల్, సిఐ రవీందర్, ఎస్సై రాజమౌళి ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రవీందర్, ఎస్సై రాజమౌళి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీ వైద్యనాథ స్వామి వారి దేవాలయం ఆవరణలో

**-భక్తులకు పరమాన్నం పులిహోర పానకం పంపిణీ చేసిన**
**-ఆర్యవైశ్య,వర్ధక సంఘం,వాసవి క్లబ్ నాయకులు**
**-రేగూరి,డాక్టర్ నాగబండి బృందం**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల కేంద్రంలోని వైద్యనాథ స్వామి వారి దేవాలయంలో మండల, పట్టణ ఆర్యవైశ్యులు, వాసవి క్లబ్, వాసవి భవన్ దాతల సహకారంతో దేవాలయం ముందు 3వేల మంది భక్తులకు నాయకుల చేతుల మీదుగా పరమాన్నం,పులిహోర,పాన కం,కూలింగ్ వాటర్ పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్య సంఘము అధ్యక్షులు రేగూరి హనుమంతరావు,వాసవి భవన్ అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం, రీజియన్ ఛైర్మన్ తెల్లాకుల అశోక్,వాసవి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, బొనగిరి రామ శేషయ్య, మేళ్లచెరువు సర్వేశ్వరరావు,కొత్త శారదా దేవి,క్లబ్ ఆఫీసర్స్ కొత్త కరుణ,కురువెళ్ల స్వాతి, దోసపాటి ఉషారాణి,క్లబ్ సభ్యులు దోసపాటి రామకృష్ణ,వంగవీటి కిషోర్, కనుమర్లపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శారీరక దారుఢ్య పోటీల్లో సత్తుపల్లి యువకునికి ఐదవ స్థానం

**- మిస్టర్ ఆంధ్రగా కంచెటి కోటేశ్వరరావు.**




సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
ఈనెల 25న చింతలపూడి లో జరిగిన మిస్టర్ ఆంధ్ర దేహదారిఢ్య పోటీలో సత్తుపల్లి కి చెందిన కంచెటి కోటేశ్వరరావు కు ఐయిదవ స్థానం దక్కింది.60 కేజీల విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానం దక్కించుకోవడం ద్వారా మిస్టర్ ఆంధ్రగా నిలిచారు. సర్టిఫికేట్, మెడల్ బహుమతిగా అందుకున్నారు. కోటి గ్రౌండ్ ఫిట్నెస్ సెంటర్ (కే జి ఎఫ్) ఏర్పాటు చేసి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శారీర దారుణ్యాన్ని సహజంగా తగ్గించుకునే విధానం పై శిక్షణ ఇస్తున్నారు. అతనికి గతంలోనువిజయవాడ ,ఇల్లందు తదితరచోట్ల దారుఢ్య పోటీల్లో బహుమతులు అందుకున్నారు. జాతీయస్థాయిలో విజేతగా నిలవాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కోటేశ్వరరావు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం సృజన సేవా సమితి కోటేశ్వరరావును అభినందించింది.

# సింగరేణిలో రైతు డ్కెరీ ఫాంను సందర్శించిన వైరా ఎమ్మెల్యే



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 26)మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన రైతు డ్కెరీ ఫాం ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ బుధవారం సందర్శించారు.డ్కెరీ ఫాం నిర్వహణ సాధక బాధలను నిర్వాహకుడు బెల్ కంపెనీ డిప్యూటీ డైరక్టర్ గుగులోత్ రవిని అడిగి తెలుసుకున్నారు.డ్కెరీ ద్వారా స్వచ్ఛమైన ఆర్గానిక్ పాలను సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యేకు రవి వివరించారు.కారేపల్లితో పాటు ఖమ్మంలోని ప్రధాన కూడళ్లలో పాలు విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. డ్కెరీ ద్వారా ప్రత్యక్షంగా 30 మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందని వివరించారు.డ్కెరీ నిర్వాహణ తీరును ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్, వాంకుడోత్ గోపాల్,ఎండీ.యాకూబ్ అలీ, మేదరి రాజా తదితరులు ఉన్నారు.

# భక్తజన సంద్రంలా నీలాద్రి

**- నీలాద్రి నీలకంఠుడి దర్శనానికి పోటెత్తిన భక్త జనం**
**- కిక్కిరిసిన శైవ క్షేత్రాలు**
**- శివనామస్మరణంతో మారు మ్రోగిన శైవక్షేత్రాలు**
**- పటిష్ట పోలీసు భద్రత నిఘాల మధ్య నీలాద్రి**
**- నీలాద్రీశ్వరుని దర్శించుకున్న ప్రముఖులు**







పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....
మహా శివరాత్రి సందర్భంగా పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవానికి పెనుబల్లి మండలంలోని శైవ క్షేత్రాలు భక్తజన శివనామ స్మరణతో మారుమోగిపోయాయి. పెనుబల్లి మండలంలోని ప్రముఖ సుప్రసిద్ధ శైవక్షేత్రం నీలాద్రిస్వర ఆలయానికి భక్త జనం పోటెత్తారు. నీలాద్రి నీలకంఠుడి దర్శనార్థం తెల్లవారుజాము నుండి భక్తులు భారీగా బారులు తీరారు. నీలాద్రి నీలకంఠుడు దేదీప్యమానంగా వెలుగొందుతూ భక్తులకు కనుల నారా దర్శనమిచ్చాడు. లక్షలాదిగా భక్తులు నీలాద్రీశ్వరునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోనేటిలో స్నానమాచరించి అనంతరం ముక్కంటిని దర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉదయం నుండి భక్తులు దండోపతండాలుగా నీలాద్రి ఉత్సవానికి ఖమ్మం జిల్లా నలుమూల నుండి భక్తులు స్వామి దర్శనానికి నీలాద్రి కి చేరుకున్నారు. భక్తులు పరమేశ్వరునికి కొలుపులు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పితృదేవతలకు పిండ ప్రధానాలు చేశారు. సుమారు రెండు లక్షల పైగానే భక్తులు శివ దర్శనం చేసుకున్నారని దేవాదాయ శాఖ అంచనా వేసింది. ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, కమిటీ డైరెక్టర్లు ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ అన్ని రకాల ఏర్పాట్లను పరిశీలించారు. గత సంవత్సరంలా ఈ సంవత్సరం మహాశివరాత్రికి 14 అడుగుల రుద్రాక్ష మహా శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహా మృత్యుంజయ హోమం, రుద్రాక్ష మహా శివంగరూపానికి పాలాభిషేకం నిర్వహించి రుద్రాక్షలను భక్తులకు పంపిణీ చేశారు. మహా కుంభమేళా జలాన్ని భక్తులకు అభ్యంగన స్నానం చేయించి చంద్రకాంత మణిలను, తాయత్తులను, స్ఫటిక శివలింగాలను విజయ్ కుమార్ బృందం భక్తులకు వితరణగా అందించారు. ఈ క్రమంలో నీలాద్రి ప్రాంగణం భక్తసంద్రంగా మారింది. దేవాదాయ శాఖ భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. వైద్య శాఖ వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సహాయం అందించారు. దైవ దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్క భక్తునికి అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. ఏసిపి రఘు పరిరక్షణలో నీలాద్రి సన్నిధికి 4 కిలోమీటర్ల పరిధిని పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు. భద్రత, ట్రాఫిక్, దర్శన క్యూ లైన్లు మొత్తం నీలాద్రి ఆలయ ప్రాంగణాన్ని క్షణక్షణం పోలీస్ శాఖ పర్యవేక్షణలో పటిష్ట భద్రతను నిఘాను ఏర్పాటు చేశారు. గత పొరపాట్లు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

**నీలాద్రి స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దంపతులు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, భారీ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లు నీలాద్రి మహా శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ చీకటి నరసింహారావు, ఈవో రమణ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ కళశాలతో వారికి స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నీలాద్రి సన్నిధిలో నీలాద్రీశ్వరుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలాద్రి ఆలయ ప్రాంగణ జాతరలో ఎటువంటి అసాంఘిక ఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అవాంఛనీయ ఘటనలు, తోపు లాటలు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా మహాశివరాత్రి జాతర మహోత్సవం దేవాదాయ శాఖ, పోలీస్ శాఖ విజయవంతం చేశాయి.

# ధర్నాకు చిన్నపిల్లల సంఘీభావం



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
సింగరేణి కాలుష్యం కోరల్లో చిక్కుకున్న తమ కాలనీని రక్షించుకోవడానికి తల్లిదండ్రులు గత 17 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు బుధవారం చిన్నపిల్లలు సంఘీభావం తెలిపారు.శివరాత్రి పండుగ సెలవు దినం కావడంతో బడిబాటకు బదులు పోరుబాట పట్టారు. సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న దౌర్జన్యకాండ నిరంకుశత్వతీరుకు తమ తల్లిదండ్రులు 17 రోజులుగా తెలుపుతున్న నిరసనకు బాసటగా నిలిచారు.దండలు ధరించి దీక్ష చేపట్టారు శైలో బంకర్ ను తమ ప్రాంతం నుండి తొలగించాలని నినాదాలు చేశారు . ధర్నా ప్రాంగణంలో చిన్నపిల్లల తీరు పరిశీలించిన సందర్శకులు వారిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, కడారి మదీనా, పాలకుర్తి రాజు, పాలకుర్తి ప్రభుదాసు, పాలకుర్తి ప్రభాకర్, వాడపల్లి కోటేశ్వరరావు, కిష్టపాటి కోటిరెడ్డి, కొత్త సాంబయ్య, రాజిని చంద్రం, కొంద నాగరత్నం, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, రామాల నాగమణి, మారోజు నాగరాజు, పాలకుర్తి ప్రవీణ్, బరగడ నరేంద్ర,చల్లా ఏసమ్మ, తాళ్ల కవలమ్మ,పాగా నిర్మల అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకు...

**-హైమావతి జ్ఞాపకార్థం బోరు ఏర్పాటు**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు...బోరు ఏర్పాటు చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంకు చెందిన నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షుడు కడారు వెంకటేశ్వరరావు ఓదార్యంతో తన సతీమణి కడారు హైమావతి జ్ఞాపకార్థం న బోరు ఏర్పాటు కు శ్రీకారం చుట్టారు. స్థానిక శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం వద్ద బుధవారం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ ప్రజలు,మరియు దేవాలయం కు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో బోరు ను ఏర్పాటు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.వేసవి లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా బోరు ఏర్పాటు చేయిస్తున్న కడారు వెంకటేశ్వరరావు ను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చెర్మన్ పోలంపల్లి నాగేశ్వరరావు కమిటీ సభ్యుడు మరికంటి వేణుబాబు,మరికంటి రమేష్,గండు సైదులు,పోలంపల్లి నాగేశ్వరరావు,మరికంటి వీరబాబు,పోలంపల్లి నారాయణ,కాసాని వీరస్వామి,పూజారి జొన్నలభట్ల ప్రసాదశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణకు ఘన సన్మానం

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**

ఖమ్మం నల్గొండ జిల్లాల 320 ఈ మాజీ గవర్నర్ గాట్ అంబాసిడర్ వైరా లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ కు గండూరి గార్డెన్స్ సూర్యాపేటలో పూర్వ జిల్లా గవర్నర్ల సన్మానోత్సవ వేడుకల్లో జిల్లా 320ఈ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు సన్మాన గ్రహీత పూర్వ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి పూర్వ గవర్నర్లు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ హెూమ్ క్లబ్ అభివృద్ధికి తోడ్పడుతు ఉన్నారని తెలిపారు ప్రతి నూతన గవర్నర్ కు జిల్లాలో అన్ని క్లబ్బులు రీజియన్ చైర్మన్లు జోన్ చైర్మన్లు గవర్నర్ చేపట్టిన సేవకార్య క్రమాలకుతోడ్పడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ గవర్నర్లు అందరూ చక్కగా ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా జిల్లాను ముందుకు తీసుకెళ్లారని పూర్వ జిల్లా గవర్నర్లను సన్మానించడం ఒక పవిత్ర కార్యక్రమాన్ని అన్నారు ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ కె వి ప్రసాద్ జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ శివశంకర్ సింహాద్రి జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ తుమ్మలూరి మురళీధర్ రెడ్డి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జి ఎల్ టి కోఆర్డినేటర్






సతీష్ కుమార్ కోడె గండూరి కృపాకర్ గుడి పూరి వెంకటేశ్వరరావు మదన్మోహన్ రేపాల డాక్టర్ వసుంధర దేవి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు

**-రాష్ట్రీయ రహదారి ప్రక్కనే ఇటుకల తయారీ**

**-బట్టీల నుంచి వెలువడే పొగతో ప్రయాణికులు అవస్థలు**

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

వైరా మండలంలో నిబంధన విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది.ఎండాకాలం సమీపించడంతో ఇప్పటినుండే ఇటుకలు వ్యాపారం మొదలైంది. దూర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకువచ్చి కనీస నిబంధనలు పాటించకుండా వ్యాపారం కొనసాగి ంచడం వల్ల పలు సమస్యలకు దారితీస్తోంది. కనీసం అధికారులు అక్రమ ఇటుక బట్టీల వైపు కన్నీటి చూడకపోవడం పలు అనుమా నాలకు దారితీస్తోంది. వేసవికాలంలో ఇళ్ల నిర్మాణాలు ఎక్కువ జరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఇటుకలను వాడుతున్నారు.దీంతో వీటికి మంచి గిరాకీ ఉంది.ఈ నేపథ్యంలో వైరా మధిర రాష్ట్ర రహదారి వెంట భారీ స్థాయిలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పచ్చని పంట పొలాల మధ్య ఇలా ఇటుకలు తయారు చేయడం వల్ల పక్కనే ఉన్న పంటలకు నష్టం వాటిల్లుతుందని పలువురు రైతులు వాపోతున్నారు.రోడ్డు పక్కన బట్టీలకు నిప్పు పెట్టడంతో రోడ్డు



మొత్తం పొగతో నిండుతుంది.దీంతో ఆ దారిలో వచ్చి వెళ్లే ప్రయాణికులకు,ఒక్కోసారి ఎదురుగా వచ్చే వాహనాల కనపడక పలు తలెత్తుతున్నాయని, ప్రమాదాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఇటుక బట్టీల యజమానులకు అవగాహన కల్పించి రోడ్డుమీద దుమ్ము లేవకుండా,పొగ ఆవరించకుండా చర్యలు చేపట్టాలని వాహన చోదకులు ప్రజలు కోరుతున్నారు.

## శైవ క్షేత్రాలలో ఆర్జేసి కృష్ణ ప్రత్యేక పూజలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలోని స్వయంభూ గుంటు మల్లేశ్వర స్వామి,తెల్దారు పల్లిశైవ క్షేత్రం ల లో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి కృష్ణ దంపతులు, కూతురు డా.జి.ధాత్రి విశేష అభిషేకాలు నిర్వహించారు.బుధవారం వేకువ జామున ఆలయానికి వెళ్లిన వారు శివ లింగానికి అర్చన, అభిషేకాలు నిర్వహించారు.

## ఘనంగా ప్రారంభమైన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను బుధవారం ఎస్సై వి. వెంకటేష్,ఆలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ పెద్దమళ్ళ మోహన్ రావు, మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్యనారాయణరెడ్డి, గ్రామ పెద్దలు చేతుల మీదుగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం, స్నేహ భావం, నాయకత్వపు లక్షణాలు పెంపొందుతాయని అన్నారు.ఈ పోటీలో 35 టీములు వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొగ్గుల రామచంద్ర రెడ్డి, ఎదురు కృష్ణా రెడ్డి, బాణాల శ్రీనివాసరావు,శాగం లక్ష్మి కుమార్ రెడ్డి, బొగ్గుల చిన్న శ్రీనివాస్ రెడ్డి, పెద్ద మళ్ళ రాంబాబు, తాళ్లూరు నాగరాజు, తల్లపరెడ్డి రామిరెడ్డి, పెద్దమళ్ళ శ్రీనివాసరావు, నాగభూషణ్ రెడ్డి, పీఈటీలు గూడూరు సత్యనారాయణ రెడ్డి, తల్లపురెడ్డి గోపి, క్రీడాకారులు పాల్గొన్నారు.







## మధిర సిమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర పట్టణములో వేంచేసి ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయంలో జరిగే మొదటి రోజు జాతరలో సిమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించారు. అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు తెల్లవారుజాము నుండి అల్పాహారం గా రవ్వ కేసరి, టమోటా బాత్, పులిహోర, దద్దోజనంను అల్పాహారంగా అందించారు. ఈ కార్యక్రమాన్నికి మధిర సీఐ మధు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అల్పాహారం తిన్న భక్తులు రుచిగా, శుచిగా ఉన్నాయని అభినందించారు.ఈ సందర్భంగా జంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి భక్తుల నుండి విశేషమైన ఆదరణ లభించిందని సుమారు నాలుగువేల మందికి అల్పాహారం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి చేయూతనిచ్చి కృషి చేసిన స్విమ్మింగ్ సభ్యులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.





## కబడ్డీ పోటీలను ప్రారంభించిన భట్టి విక్రమార్క.....

**-అనంతరం నేరడ శివాలయంలో ప్రత్యేక పూజలు....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని నేరడ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కబడ్డీ పోటీలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గల శివాలయంలో సతీమణి మల్లు నందిని విక్రమార్కతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రశాంతమైన వాతావరణం లో శాంతియుతంగా క్రీడలు నిర్వహించాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. క్రీడలు క్రీడాకారులకు మానసిక ఉల్లాసాన్ని శరీర దృఢత్వాన్ని ఇస్తాయని ఎటువంటి కక్షలకు పోకుండా సోదర భావంతో ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 44 సంవత్సరాలుగా క్రీడల పట్ల మక్కువతో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దూసరి నేతాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయుడు సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూవాల దుర్గాప్రసాద్ రాయల నాగేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు మడుపల్లి భాస్కర్ గౌడ్ కన్నెబోయిన గోపి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి ప్రగతి తదితరులు పాల్గొన్నారు.



## జాతర భక్తులకు మజ్జిగ పంపిణీ


**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వైరా వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో గండగలపాడు సాయిబాబా గుడి దగ్గర లక్ష్మీపురం తిరునాళ్లకు వెళ్లే భక్తులకు పండ్లు పులిహోర ప్రసాదం మజ్జిగ అందజేశారు . జాతరకు వెళ్లే భక్తులకు వాసవి క్లబ్ ద్వారా అందించటం కల్వ సుజాత ఆర్యవైశ్య అభిమాన సంఘం సభ్యులు అభినందించారు ఇక ముందు కూడా మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కల్వ సుజాత అభిమాన సంఘం సభ్యులు అను మోలు భాస్కరరావు వైరా వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు సెక్రటరీ జీవివి. రవికుమార్ ట్రెజరర్ మైలవరపు శ్రీనివాసరావు రాయల వాసు రాయల కృష్ణారావు రాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# హర హర నామ స్మరణంతో మారుమ్రోగిన శివాలయాలు..

## -ఉదయం నుండే బారులు తీరిన భక్తులు..
## -ఆలయాలలో స్వామివారిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు.. అధికారులు...

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**
మహాశివరాత్రి సందర్భంగా మండలంలో ఉన్న పలు దేవాలయాలు భక్తుల హర హర నామ స్మరణతో మారుమ్రోగాయి. బుధ వారం తెల్లవా రుజాము నుండే భక్తులతో ఆలయాలు కిక్కిరిసి స్వామి వారి దర్శనం కోసం ఆలయాలు కిటకిటలాడాయి. మం డల కేంద్రంలో ఉన్న అతి పురాతన కృష్ణ దేవరాయలు కాలం నాటి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి భక్తుల సందడి నెలకొంది. పట్టణ ప్రజలు కుటుంబ సమేతంగా విశ్వేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిం చుకున్నారు. ఈ క్రమంలోనే మండలంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన వడ్లగూడెం భువన సుందరి సమేత మల్లేశ్వర స్వామి గట్టు ఆలయంలో కన్నుల పండుగగా రంగ రంగ వైభవంగా స్వామివారికి ప్రత్యేక దర్శనాలు జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్ర మాల కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు లు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దిశలోనే గురువాయి గూడెం గ్రామ శివారులో ఉన్న కాకతీయుల నాటి అతి పురాతన దేవా లయం అయిన టువంటి శంకరగిరి దుర్గేశ్వర స్వామి ఆలయాన్ని అశ్వ రావుపేట నియో జకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ దంప తులు కాలినడకన ఆలయాన్ని సందర్శించి క్షీరాభిషేకం..చేసి ఆలయ వద్ద ఉన్న అతి పురాతన బావి నుండి నీళ్లను తోడి స్వామివారికి అభిషేకం చేయించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యతను తాను తీసుకుంటు న్నానని ఎంతో మహిమగల శంకరగిరి దుర్గేశ్వర స్వామి ఆలయాన్ని త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నాచారం గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ జగదాంబ సమేత జై లింగేశ్వర స్వామి ఆలయంలో అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని ఆలయ అభివృద్ధి దాతలు నరుకుళ్ల త్రినాథ్, భవాని శంకర్ లు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలో ఉన్న ఆలయా లను ఆయా ఆలయ బాధ్యులు స్వామివారి దర్శనాలలో పాల్గొనే భక్తు లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయ ండంతో భక్తులు ఆలయ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గట్టు మల్లే శ్వర స్వామి ఆలయ బాధ్యులు రావు గంగాధర్ రావు, రావు పండు బా బు, నాచారం జైలింగేశ్వర స్వామి ఆలయ బాధ్యులు సొసైటీ చైర్మన్ ఎలి ్లన రాఘవరావు, మండల సీనియర్ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, ఎల్లిన మురళి, మాజీ ఎంపీటీసీ గూడపాటి వెంకట్రావు, బేతిని నాగేశ్వం ్రావు, జల్లిపల్లి కిషోర్,ల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.





# కన్నుల పండుగగా మహా శివరాత్రి వేడుకలు

## -ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తజనం, -కమణీయంగా శివయ్య కళ్యాణం





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**
మండలంలోని పాపకొల్లు గ్రామంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఉమా సోమలింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బేతాళ పాడు గ్రామం సమీపంలోని సోమన్న లొద్ది వద్ద స్వయంభుగా కొలువైన సోమన్న స్వామి ఆలయం, కాకర్ల పాలగుట్ట రుక్మిణి సహిత వేణుగోపాలస్వామి ఆలయం,గంగారం తండా శివాలయం వివిధ గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామాల్లోని భక్తులు తెల్లవారు జాము నుంచే ఆలయాల వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పెద్దలు, మహిళలు ఒక్క పొద్దులు ఉండి శివయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు .మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉదయం మంగళ వాయిద్యాలతో మామిడి తోరణా అలంకరణ నిర్వహించారు .శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో దేవస్థానం ప్రాంగణం కిటకిటలా డింది. ఆలయం పండపంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు భజనా కార్యక్రమం నిర్వహించారు.ఆలయ పరిసర ప్రాంత ంలో చిన్నపిల్లల ఆట వస్తువులు, తినుబండారాల దుకాణాలను ఏర్పాటు చేశారు.మండల ప్రాథమిక వైద్య క్రేంద్ర ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిసర ప్రాంత భక్తులు ఆలయ దేవత మూర్తుల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఉమా సోమలింగేశ్వర స్వామి వారి కల్యాణ వేడుక కన్నుల పండు గగా,కమనీయంగా, కనీవిని ఎరు గని రీతిలో అంగరంగ వైభవంగా జరిగింది. పలువురు దంపతులు పిటలపై కూర్చుని శివయ్య కళ్యాణ వేడుకలను నిర్వహించారు.


## నేరడ శివాలయంలో స్నాన ఘట్టం ప్రారంభం

**చింతకాని : సూర్య(మేజర్ న్యూస్) –**
చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహని ర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా.... ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్క రింపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమే తంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహ కులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందు, టేకులపల్లి ,ఆళ్లపల్లి ,గుండాల మండలాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల వివరాలు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –**
నేటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్ర వివరాలను జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ తెలియ జేశారు. అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును సద్వినియం చేసుకో వాలని ఆయన కోరారు. ఇల్లందు పోలింగ్ కేంద్రం నెంబర్ 99 జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ ఏడవ క్లాసు రూమ్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కేంద్రంలో మొత్తం 218 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్విని యోగం చేసుకుంటారని ఇందులో స్త్రీలు 105 మంది కాగా పురుషులు 113 మంది ఉన్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా టేకులపల్లి పోలింగ్ కేంద్రం నెంబర్ 98 ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మొత్తం 134 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటారని అందులో 49 మంది స్త్రీలు, 85 మంది పురుషులు ఉన్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆళ్ళపెల్లి పోలింగ్ కేంద్రం నెంబర్ 77, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 15 మంది లో పురుషులు తొమ్మిది మంది,స్త్రీలు ఆరుగురు ఓట్లు వేస్తారని తెలిపారు. అదేవిధంగా గుండాల మండల పోలింగ్ కేంద్రం నెంబర్ 88 ట్రావెల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో మొత్తం 13 మంది ఓటర్లు ఉండగా పురుషులు ఆరుగురు, స్త్రీలు ఏడుగురని ఆయన తెలిపారు. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఓటర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు ఉండవని,బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుందని,పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫోటో ఉంటాయని తెలిపారు. ఓటర్లకు వారి క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అంతేకాక ండా ఆయా కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా గట్టి పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.






## శంభో శంకర...హారహార మహాదేవా...

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని వివిధ గ్రామాలలో మహశివరాత్రి సందర్భంగా శివాలయా లలో ఓం నమశివాయ... శంభో శంకర హార హర మహాదేవా అంటూ భక్తి పారవశ్యం వెల్లువిరిసింది.మండల కేంద్ర ంలోని శ్రీ వైద్య నాథస్వామి,శ్రీ ఉత్తరేశ్వరస్వామి,శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయాలలో తెల్లవారు జాము నుంచే భక్తులతో కిటకిటలా డాయి.భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్రెడ్డి,తాంద్ర వినోద్రావు లు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు బీఆర్ఎస్. రియల్టర్ల అసోసియేషన్, భక్తరామదాసు యూత్, ఆర్యవైశ్య సంఘం తదితర స్వచ్చంధ సంస్థలు పులిహోర,మజ్జిగ, మంచినీరు,పానకం, ప్రసాదా లను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయ కులు మన్నం బహుయ్య డీసీఎంఎస్ డెరెక్టర్ నాగుబండి. శ్రీనివాస రావు,సోడే పొంగు ప్రశాంతు, లింగస్వామి,షేక్ ఖాసిం సాహెబ్,పాగర్తి సుధాకర్,తోగాటి నాగచారి, జెర్రిపోతుల అంజని కడియాల నరేష్,దోసపాటి శేఖర్,మాటూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




# మహాశివరాత్రి సందర్భంగా పలు దేవాలయాలలో పూజ కార్యక్రమాలు

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** – మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు శివాలయాల్లో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. పాత పాల్వంచ చింతలచెరువు కట్టపై వున్న ఆత్మలింగేశ్వరస్వామి దేవాలయంలో కొత్వాల పూజలు చేశారు. బొల్లోరుగూడెం లోని శ్రీలలితకామేశ్వర స్వామి దేవాలయంలో, దమ్మపేట రోడ్ శ్రీనివాస కాలనీ గుట్ట వద్ద గల శివాలయంలో, అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమ్మగుడి మాజీ డైరెక్టర్ ఎస్‌విఆర్‌కే ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, సందు పరభాకర్, మిరియాల కమలాకర్, శివలెంక అశ్విని కుమార్, శనగా రామచందర్, నాగభూషణం, అజిత్ కుమార్, మస్నా శ్రీనివాస్, కేశబోయిన కోటేశ్వరరావు, ముడిక శ్రీనివాసరావు, చెరుకు అశోక్, మహీపతి వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివాసి విద్యార్థులకు భోజనం ఏర్పాటు

### పలకలు, బలపములు పంపిణీ



**పాల్వంచ రూరల్ ,సూర్య(మేజర్ న్యూస్)** – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం దంతేలబోర ఎస్సీ కాలనీ పంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఆదివాసీ పేద పిల్లలకు స్త్రీ శక్తి ఫౌండేషన్ వారి ద్వారా పలకలు, బలపములు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసి, ఒక పూట భోజనం స్వయంగా వండి, వడ్డించి పిల్లలు, గ్రామస్తులతో కలిసి ముచ్చటించిన శ్రీ శక్తి ఫౌండేషన్ సభ్యురాలు ఎం ఉమా కుమారి గారు మరియు వారి కుమార్తె కుమారుడు దంతేలబోర నుండి సుమారు రెండు కిలోమీటర్ల దూరం అడివిలో కనీసం సరైన రహదారి సౌకర్యం కూడా లేని ఆ గ్రామానికి చాలా ఓపికతో అడవి దారి గుండా నడిచి వెళ్ళి గిరిజనుల జీవన విధానాన్ని చూసి చలించి పోయిన స్త్రీ ఫౌండేషన్ సభ్యులు. వీలు కలిగినప్పుడల్లా మళ్లీ,మళ్లీ స్త్రీ శక్తి ఫౌండేషన్ ద్వారా సీతారాంపురం గ్రామస్తులకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు ప్రియ, అనిత, పావని, అమృత్, సుష్మ, ప్రసన్న, నర్మథ. మరియు వారికి సహాయకులుగా నిమ్మల రాంబాబు, వి నాగప్రసన్న కుమారి, డి గోపి, పి నాగరాజు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్

### అండగా ఉంటామని భరోసా కల్పించిన రోజా బాలోజీ దంపతులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**– సాయిరాం తండా గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి పూరిల్లు దగ్ధమైన గుగులోత్ వీరు కుటుంబాన్ని ఆ గ్రామ మాజీ సర్పంచ్ ధరవత్ రోజా ఆర్థిక సహాయం అందించారు.ప్రమాదం జరిగిన సమయంలో మాజీ సర్పంచ్ దంపతులు రోజా బాలాజీ ఇంటిలోపల ఉన్న సామాగ్రిని బయటకు తెచ్చారు.మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు.అనంతరం వీరు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సాయం చేయూతనిచ్చారు.బాధిత కుటుంబ సభ్యులకు అన్నివేళలా అండగా ఉంటామని సాయిరాం తండా మాజీ సర్పంచ్ ధారావత్ రోజా బాలోజీ దంపతులు తెలిపారు.

# సింగరేణి ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స





అండాశయంలోని గడ్డలను తొలగింపు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)**– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్థానిక ప్రధాన ఆసుపత్రి వైద్యులు అరుదైన వైద్య చికిత్సలు చేస్తూ ప్రయివేట్ ఆసుపత్రులకు ధీటుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం సింగరేణి ఉద్యోగి సతీమణి గత కొంతకాలంగా గైనిక్ సమస్యతో బాధపడుతూ ఆసుపర్తికి రావడంతో ఆమెకు శస్త్ర చికిత్సను చేయడం జరిగింది. సింగరేణి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మాలతి సదరు మహిళకు ఆపరేషన్ చేసి కడుపులోని పెద్ద సైజ్ లో ఉన్న 9గడ్డలను తొలగించి ఆమెకు ప్రాణాపాయం లేకుండా చేసారు. అయితే ఆమెకు నిర్వహించిన ఈ ఆపరేషన్ కోసం హైదరాబాద్లోని ఏ కార్పొరేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తే సింగరేణికి సుమారు రూ లక్ష ఖర్చు అవుతుందనే ఆలోచన చేసి ప్రధాన ఆసుపత్రిలో సదరు ఆపరేషన్ ను పూర్తి చేసి పలువురు ఆసుపత్రి సిబ్బంది, ఉన్నతాధికారుల మన్నలను పొందారు. ఈ ఆపరేషన్ చేసినందుకు డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ రవళి లతో పాటు థియేటర్ సిబ్బంది సహకరించారు.

# శ్రీ అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు











**పాల్వంచ రూరల్ ,సూర్య(మేజర్ న్యూస్)**– శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం, ఆలయ పక్షోత్సవములు మంగళవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి చే ప్రారంభించబడినవి. 2వ రోజు మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉదయం "గణపతిపూజ, శ్రీ స్వామివారికి అభిషేకములు, అష్టోత్తరపూజ, మహాన్యాసపారాయణం, అనంతరం జరిగిన రుద్రహోమం మరియు మృత్యుంజయ హోమంలో ఏడుగురు (7) దంపతులు రూ.1516/- లను చెల్లించి పాల్గొన్నారు. ఈ ఉత్సవములు ఖమ్మంకు చెందిన బ్రహ్మశ్రీ అవధానుల శివసంతోష్శర్మ ఆధ్వర్యంలో ఋత్వికులచే, దేవస్థాన అర్చకులచే నిర్వహించ బడుచున్నవి. రాత్రి 7 గం౹౹లకు శ్రీ స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను వాహనములపై కళ్యాణ మండపమునకు తీసుకువచ్చుట, రాత్రి 11.30 ని?లకు శ్రీ స్వామివారి కళ్యాణం, రాత్రి 12.00 గం?లకు లింగోద్భవకాలంలో అభిషేకం నిర్వహించబడును. శ్రీ స్వామివారి కళ్యాణ పీటలపై కూర్చునే దంపతులు రూ.1120/- లను చెల్లించి తమ పేరును నమోదు చేసుకోగలరు. అదేవిధంగా గురువారం ఉదయం "గణపతిపూజ, కర్మణపుణ్యాహవాచనం 10 గంటలకు మూల మంత్రహోమములు, జయాధి హోమము, మహాపూర్ణాహుతి, అనంతరం వసంతోత్సవము, అవబృదము, త్రిశూలస్నానములు, ధ్వజవరోహణము, తీర్థప్రసాద వినియోగము, రాత్రి 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుష్పయాగ శయనోత్సవము, చూర్ణోత్సవము, డోలోత్సవము అనంతరం దంపతి తాంబూలం తీర్థప్రసాద వినియోగం నిర్వహించబడును.

# నాచారంలో జయ లింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** – మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాచారం గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ జగదాంబ సమేత జయలింగేశ్వర స్వామి ఆలయాన్ని, వడ్లగూడెం దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయాన్ని, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ బాధ్యులు మాజీ ఎమ్మెల్యే మె చ్చా నాగేశ్వరావుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్లగూడెం దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ బాధ్యులు రావు గంగాధర్ రావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు దారా యుగంధర్, నాచారం జయ లింగేశ్వర స్వామి ఆలయ బాధ్యులు నరుకుళ్ల త్రినాధ్, జమలాపురం భవాని శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ గూడపాటి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు..

సూర్య
www.suryaa.com

గురువారం 27 ఫిబ్రవరి 2025

## గణపేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

### – పాలాభిషేకం చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

కాకతీయుల కాలంలో నిర్మించిన కూసుమంచి లోని ప్రఖ్యాత గణపేశ్వ రాలయంలో ఖమ్మం ఎంపీ రామస హాయం రఘురాంరెడ్డి బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. గర్భగుడిలో శివలింగానికి పాలాభిషేకం చేశారు. ఉభయ ఖమ్మం జిల్లాల ప్రజలకు అంతా మంచి జరగాలని మనసారా ఆకాంక్షించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన పవిత్ర శైవ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, నాయకులు మంకెన వాసు, బారి శ్రీనివాస్, బండారుపల్లి శ్రీను, చెన్ను వెంకటరమణ, పెంద్ర అంజయ్య, చిలక బత్తిని రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కురవి వీరభద్రుడికి ఖమ్మం ఎంపీ రఘురాముడి విశేష పూజలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మహబూబా బాద్ జిల్లా కురివిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి గారు బుధ వారం సాయంత్రం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాం చంద్రనాయక్.. ఎంపీ గారికి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ లకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహబూబా బాద్ జిల్లా నాయకులు నూకల అభినవ్ రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మరిపెడ మాజీ సర్పంచ్ రామ్ లాల్ నాయక్, నాయకులు అశోక్, అంబరీష్, అఫ్జల్ పాల్గొన్నారు.

## బీజేపీ బలపరచిన పులి సరోత్తం రెడ్డిను గెలిపించండి...

### –బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరచిన తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని గుండా దామోదర్ రెడ్డి సంబధిత ఉపాధ్యాయులను కోరుచున్నాను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్ల మరియు విద్యారంగా సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం పోరాడే వ్యక్తీ పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని మరియు ఉపాధ్యాయులకు కు శాపంగా మారిన జి. ఓ 317 మరియు జి. ఓ 3 లను పరిష్కరించే సత్తా ఉన్న నాయకుడు ఒక పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఐదు డి ఎ ల విడుదల మరియు 2023 వ సంవత్సరం నుండి పీఆర్సీ తదితర విషయంలో ప్రభుత్వంతో పోట్లాడి ఐన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి సాధిస్తారు.విద్యారంగ మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం చొరవ



తీసుకొని వాటిని పరిష్కారం కొరకు శాసన మండలి లో గొంతుక వినిపిచ్చే నాయకుడు కూడ ఒక పులి సరోత్తం రెడ్డి అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన ఉపాధ్యాయుల కు ఇచ్చిన హామీల అమలు కొరకు నిరంతరం పోరాటం కొనసాగి స్తారని హామీ ఇచ్చారు .టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేవిధంగా ఉపాధ్యాయుల అందరికీ ఎల్లవేళలా అందుబాటలో ఉండే వ్యక్తీ పులి సరోత్తం రెడ్డి మాత్రమే పోటీలో ఉన్న మిగిలిన నాయకులు గతంలో చేసిన పనులు కూడ ఒక్కసారి ఆలోచించండి, వారు ఉపాధ్యాయ సమస్యలు పట్ల స్పందించిన తీరు అరుదు.కావున భారతీయ జనతా పార్టీ బలపరచిన తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి వారిని ఆశీర్వదించాలని కోరుచున్నాము.

---

## సింగరేణి అవకతవకల పై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌ను నియమించండి

### –అమిత్ షాను కోరిన పొంగులేటి సుధాకర్ రెడ్డి.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

నాసిరకంగా నిర్మించిన సైలో బంకర్ కారణంగా రెండు సంవత్సరాల మెయింటినెన్స్ పూర్తికాకముందే బీటలు వారి కిష్టారం గ్రామ ప్రజల అనారోగ్యానికి కారణమై అనేక శ్వాసకోశ ఇబ్బందులు ఎదుర్కొంటున్న కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ వాసుల స్థితిగతులను స్వయంగా పరిశీలించిన అంతరం భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకులు గ్రామ ప్రజల అందించిన వినతి పత్రాన్ని స్వయంగా కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా ని కోయంబత్తూర్ లో కలుసు కొని నాసిరకంగా నిర్మించిన సైలోబంకర్ కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న సింగరేణి బాధితుల గోడును మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డివివరించినరు.సత్తుపల్లి, కొత్తగూడెంలో నిర్మించిన క్వార్టర్స్ లో సైతం అనేక అవకతవకులు జరిగాయని వాటిపై సమగ్ర విజిలెన్స్ కమిషన్ ను నియమించి నిగ్గు తేల్చాలని అదేవిధంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న సింగరేణి ప్రజల కోరిక అయిన టువంటి సైలోబంకర్ ను తరలించడం లేదా తక్షణమే పునరావాసం కల్పించడంపై అమీషాను కోరగా సానుకూలంగా స్పందించిన అమిత్ షా తక్షణమే దీనిపై విచారణ జరిపించి విజిలెన్స్ కమిషన్



నియమించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారని పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు . స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు భాస్కర్ని వీరంరాజు నంబూరి రామలింగేశ్వర రావు ఈవి రమేష్ పాలకొల్లు శ్రీనివాస్, మిశ్రా, రాఘవరావు తదితరులు సింగరేణి కాలుష్య తీవ్రతను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని తక్షణమే కిష్టారం ప్రజలకు న్యాయం జరిగేంతవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టనని పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు.

## కొక్కిరేణి గ్రామానికి కొత్త శోభ... ప్రాచీన ఆలయాలకు పునర్ వైభవం

### -గత కొన్ని ఏళ్లుగా శిథిలావస్థలో పురాతన శివాలయం
### -ఆలయ పునర్నిర్మాణానికి ముందుకొచ్చిన స్థానికులు,- నేడు శివపార్వతుల కల్యాణోత్సవం, ఊరేగింపు
### - పురాతన దేవాలయాన్ని ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయాలి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో దశాబ్దాలుగా శిథిలావస్థలో ఉన్న ఆలయానికి కొత్త శోభ సంతరించుకుంది . ఘనమైన చరిత్ర కలిగి ఆదరణకు నోచుకోని పురా తనాలయాలు ప్రస్తుతం పూర్వవైభవం రానుండడంతో కొక్కిరేణి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న గుట్టపై ఉన్న శివాలయం కొంత కాలంగా నిరాదరణకు గురైంది. ప్రస్తుతం పూర్వవైభవం రావడంతో కొక్కిరేణి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలనాడు ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించిన ఈ ఆలయం ధూపదీప నైవేద్యాలకు నోచుకోకుండాపోయింది. కొక్కిరేణి గ్రామానికి చెందిన పల్లెల రాములుకి గత కొద్ది రోజుల క్రితం రాత్రి నిద్రిస్తున్న సమయంలో స్వప్నంలో కనిపించిన ఆ మహాశివుడు మీ గ్రామంలో పురాతన శివాలయాన్ని పునర్ ప్రారంభించి ధూప దీప నైవేద్యాలు పూజా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పడంతో కొక్కిరేణి గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి పూర్వవైభవం తీసుకువచ్చారు .గతంలో ఇక్కడి శివాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా జాతర, బండ్ల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగేవి. కాలక్రమేణా ఆలయం శిథిలావస్థకు చేరుకున్నది.

**నేడు పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం..**

పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు, అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఆలయం పునరుద్ధరణ కావడంతో ఈ ఉత్సవాలు వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**కాలగర్భంలో కాకతీయుల కళా సంపద**

కాకతీయుల కళా సంపద కాలగర్భంలో కలసిపోతోంది. కళ్లముందే అద్భుతమైన కట్టడాలు శిథిలమవుతున్నాయి. దాదాపు 12వ శతాబ్దం నాటి చరిత్ర కలిగిన ఆలయాలు కాకతీయులు నిర్మించారు. ఇప్పుడు ఆనాటి ఆనవాళ్లు కనుమరుగవుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని దేవాలయాలు ఆదరణకు నోచుకోకపోగా మరికొన్ని చెట్ల పొదల్లో మగ్గిపోతున్నాయి.గతంలో నిత్య పూజలు, ధూపదీప నైవేద్యాలతో అలరారిన ఆలయాలు నేడు నిర్లక్ష్యపు నీడలో కొట్టుమిట్టాడుతున్నాయి. కాకతీయులు నిర్మించిన ఆలయాల ఆలన పాలనను పట్టించుకునేవారు కరవయ్యారు. దీంతో పలు చోట్ల ఆలయాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో కాకతీయులు నిర్మించిన శివాలయాలు ఆదరణకు నోచుకోవడం లేదు. ఆలయాలపై చెక్కిన అపురూప శిల్ప కళా సంపద కాలగర్భంలో కలిసిపోతోంది. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో, ప్రాచీన కట్టడాలు కనుమరుగైపోతున్నాయని ప్రజలు



ఆరోపిస్తున్నారు. అద్భుత కట్టడాలు పూర్తిగా శిథిలావస్థకు చేరి ఆలయ గర్భగుడి వెనుక భాగంలోని పెద్దపెద్ద రాతి బండలు పక్కకు ఒరిగిపోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎప్పుడు కూలుతుందోననే భయంతో భక్తులు ఆలయంలోకి వెళ్లడానికి జంకుతున్నారు. ఆలయం చుట్టూ ముళ్లపొదలు దట్టంగా పెరిగిపోయాయి. దీంతో భక్తులు ఆలయంలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇటీవల కొందరు భక్తులు ముందుకొచ్చి ముళ్ల పొదలను తొలగించి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఆలయాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు. పురాతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసి ఆలయానికి పునర్వైభవం తీసుకురావాలని గ్రామస్తులు కోరుచున్నారు

# సమస్యలపై కొట్లాడే... బీజేపీని గెలిపించండి

**-గెలిచి కాంగ్రెస్ పంచన చేరే వారిని నమ్మకండి**

**-ప్రశ్నించే గొంతుక బీజేపీ గెలుపు ద్వారా సమస్యలు పరిష్కారం**

**-కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఉపాధ్యాయుల సమస్యల పై కొట్లాడే... బీజేపీ ని గెలిపించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి కోరారు. మండలం లోని కోత్తకొత్తూరు లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక లలో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి ని గెలిపించాలని కోరారు. 317 జీవో ద్వారా ఉపాధ్యాయుల జీవితాలు చిన్నాభిన్నమైయ్యాయని పేర్కో న్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కుంటున్న అనేక సమస్యలకు పరిష్కారం కేవలం బీజేపీ ద్వారానే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ అభ్యర్థు లను నిలబెట్టలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాయని అన్నారు.పేదల సభలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలదీసేందుకు బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎవరు గెలిచినా చివరకు కాంగ్రెస్ పంచన చేరుతున్నారని అన్నారు. కానీ బిజెపికి ఆ చరిత్ర లేదని అన్నారు. అందుకే ప్రశ్నించే గొంతుక బిజెపిని గెలిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ బిఆర్ఎస్ లు ఒకటయ్యాయని ఆరోపించారు. మండలిలో పులిలా గర్జించే సర్వోత్తమ్ రెడ్డి కావాలో దృష్టి కాంగ్రెస్ గూటికి చేరే వారు కావాలో ఆలోచించుకోవాలని అన్నారు. ముసుకుతో వస్తున్న వారి పట్ల ఉపాధ్యాయుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వీడియోకెల సమావేశంలో యువమోర్చే జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు పాగతి సుధాకర్,జ్ఞాన రత్నం, సయ్యద్ మోహిద్దిన్, కళ్యాణ్ నాగేశ్వరరావు,తోగాటి నాగ చారి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాలకు జాతరకు పోటెత్తిన జనం

**-శివాలయంలో పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి26) మండలంలోని కోటిలింగాలలో మహాశివరాత్రిని పురస్కరించుకోని బుధవారం ప్రారంభమైన జాతరకు జనం పొట్టెవత్తారు.ఉదయం నుండే జనం ఆలయానికి చేరుకోని దర్శ నంకు క్యూ కట్టారు.ఆదివాసీల పర్యవేక్షణలో ఆనాధిగా కోటిలింగాల జాతర సాగుతుంది.ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతరకు ఏర్పాట్లు చేశారు.ఈ జాతరకు ఇల్లందు, కారేపల్లి, మకా మేం ల్లి,గార్ల, బయ్యారం, టేకులపల్లి మండలాలకు చెందిన వారు అధిక ప్రాధాన్యత ఇస్తారు.భక్తులు మైలలు తీర్చుకోవటానికి, పుణ్యస్నానాలు ఆచరించటానికి పెద్దసంఖ్యలో వచ్చారు.భక్తులు తెల్లావారుజాము నుండే ట్రాక్టర్లు, ఆటోల్లో కోటిలింగాల చేరుకోని ఆలయ సమీపంలో చెట్ల నీడన ప్రత్యేక గుడారాలు వేసుకోని వంటావార్పు చేసుకున్నారు. కోటి లింగాల గర్భగుడి, 108 శివలింగాల సముహం, భక్త కన్నప్ప,నాగదేవత, శివ య్య పాదలు వద్ద భక్తులు పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కోటిలింగాల ఏరు వద్ద స్వయంభుడిగా వెలిసిన శివుడి పాదాల ాకృతికి కాకతీయుల కాలం నుండి విశేష పూజలు జరుగుతున్నాయి. భూమి నుంచి వచ్చే భూగంగాజలం కోసం భక్తులు పోటీలు పడ్డారు.



ఆలయంలో పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే

కోటిలింగాల జాతరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరైనారు. ఇల్లందు మార్గంలో ఎమ్మెల్యేఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ అలెంవెంకటేశ్వర్లు స్వాగతం ఫలికారు. పూజ అనంతరం జాతరను కలియ తిరిగారు. భక్తులతో ఆలయ విశేషాలను అడిగితెలుసుకున్నారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు బంద్ బస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.దేవదాయశాఖ ఆధ్వర్యంలో గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు.ఈకార్యక్రమాలలో ఈవో కే.వేణుగోపాలాచార్యులు,పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య,దేగల ఉపేందర్,నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి,ఇమ్మడి తిరుపతిరావు మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు,మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, దారావత్ వినోద్, అజ్మీర ఈరు, ఎండీ.యాకూబ్అలీ,హేమలత, తోటకూరి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు శివాలయాలలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు

**- శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 26 :**



మహాశివరాత్రి మహోత్సవ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలలోని శివాలయాల్లో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కల్లూరులోని శ్రీ కాశ్మీర మహాదేవరా క్షేత్రం అప్పయ్య స్వామి శివాలయం శ్రీ గంగా పార్వతుల శివాలయం చిన్న కోరుకొండి లోని భ్రమరాంబ సామెత మల్లికార్జున స్వామి ఆలయాల్లో శివరాత్రి జాతరను పురస్కరించుకొని పలు ప్రాంతాల నుండి ఆలయాలకు భక్తులు పోటెత్తారు శివ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి బుదవారం తెల్లవారు జామున 5 గంటల నుండి ఆలయాలలో వేంచించి ఉన్న పార్వతీ పరమేశ్వరుల స్వామివార్లను దర్శించుకుని భక్తులు పూజలు చేశారు వారి కోరికలు నెరవేరలని స్వామివారిని వారు వేడుకున్నారు ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవమును అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఆలయ ప్రాంగణాల్లో అన్నదాన భజన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు చెన్నూరు లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఆలయాల్లో భక్తులు దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ ఈవో ఎస్ వి డి ప్రసాద్ తో పాటు ఆలయ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# చట్ట సభలో ప్రాతినిధ్యం లేని కులాలకే ఎమ్మెల్సీ సీటు కేటాయించాలి

**-పిసిసి మాజీ కార్యదర్శి , మాదిగ సామాజిక వర్గ సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వక్కల గడ్డ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం జిల్లా లో ఓసి సామజిక వర్గం ఎస్టి ( కోయ, లంబాడా ) వర్గాలకు చెందిన వారు ప్రజా ప్రతినిధులు గా ఉన్నారని , ఎస్సీ (మాదిగ ) సామాజిక వర్గం , బిసి లో 56 కులాల్లో ఎవరికి చట్ట సభల్లో జిల్లా నుండి ప్రతినిధ్యం లేదని , జిల్లాలో మాదిగలు 18 శాతం బీసీ లు 60 శాతం తో గెలుపు ఓటమి లు ప్రభావితం చేసే స్థాయి లో ఉన్నారని , ఖమ్మం జిల్లా నుండి ఆ పై వర్గాలకు పార్టీ లో మొదటి నుండి కష్టపడి పని చేసిన వారికే ఎమ్మెల్సీ కేటాయించి జిల్లా లొ ఈ వర్గాల వారికీ న్యాయం చేయాలనీ కోరారు.ఈ విషయం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను కలుస్తామని,అంతే కాకుండా డిల్లీ వెళ్లి గౌరవ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే లను కలుస్తామని తెలిపారు .

# కారేపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి26) నల్గొండ ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కారేపల్లిలో మూడు బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సంపత్‌కుమార్ తెలిపారు. గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కారేపల్లి మండలంలో 177 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్ర 4 గంటల వరకు సాగనుంది. ఎన్నికల అధికారులు పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేశారు.

# లక్ష్మీపురం రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**





ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మి పురం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జాతర కార్యక్రమం లో పాల్గొని భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే ఉత్సవాలు దేవాదాయ శాఖ ప్రభుత్వ శాఖలు ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాట్లు చేయటం జరిగిందని తెలిపారు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఇందిరమ్మ రాజ్యంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు విజయవంతం కావాలని పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సోనియాగాంధీ పేరున పూజలు నిర్వహించటం జరిగిందని తెలిపారు శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క మూడు కోట్ల 20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని తెలిపారు శివపార్వతుల కళ్యాణానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దంపతులు హాజరవుతున్నారని తెలిపారు . కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.